# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక

TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 57 మంగళవారం 07.04.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar




# ₹220 కోట్లతో.. భూమి పూజ

బాసర ఆలయాభివృద్ధి సీఎం రేవంత్ శ్రీకారం

కుటుంబ సమేతంగా అమ్మవారికి పూజలు

మనవడికి ఆలయ సన్నిధిలో అక్షర శ్రీకారం

గోదావరి పుష్కరాల పనులు వేగవంతం చేయాలి

హాజరైన డిప్యూటీ సీఎం బట్టి

మంత్రులు జూపల్లి, కొండా సురేఖ

3

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చదువుల తల్లి కొలువైన బాసర క్షేత్రాన్ని, ఆలయ పురవీధులను పరిశీలించిన సీఎం.. తన మనవడికి అక్కడే అక్షర శ్రీకార పూజలు నిర్వహించారు.

తెలంగాణ కెరటం:

# సింగరేణిలో భట్టి అవినీతిపై విచారణకు సిద్ధమా?



హైదరాబాద్:తెలంగాణ కెరటం:సింగరేణిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అవినీతిపై విచారణకు సిద్ధమా? అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో "సేవ్ సింగరేణి" రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ కార్మికుల కారుణ్య నియామకాలపై కాకుండా ప్రభుత్వ అవినీతిపై విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టాన్ని కొంత పూడ్చేందుకు గత ప్రభుత్వం కొన్ని సడలింపులతో 20 వేల మంది కార్మికులకు ఉద్యోగాలు ఇచ్చిందని చెప్పారు. గత ప్రభుత్వ పాలసీపై ఎంక్వైయిరీ ఎలా చేస్తారని ప్రశ్నించారు. రాజస్థాన్ ప్రభుత్వంతో సింగరేణి సంస్థ రూ.11 వేల కోట్ల ఒప్పందం చేసుకుందని కవిత చెప్పారు. ఒక మెగావాట్ విద్యుత్‌కు అయ్యే ఖర్చుకు మూడు రెట్లు ఎక్కువ ఖర్చు పెట్టే విధంగా ఆ ఒప్పందం ఉందని తప్పుపట్టారు. అదే విధంగా లిథియం రిఫైనరీ అంటూ అల్ట్ మిన్ అనే చిన్న కంపెనీతో రూ. 2,250 కోట్ల ఒప్పందం చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 27 లక్షలు కూడా ఆదాయం లేని సంస్థతో రూ. 2,250 కోట్ల ఒప్పందం ఎలా చేసుకున్నారని ఆమె ప్రశ్నించారు. డీజిల్ కుంభకోణంలో రూ.250 కోట్లు, అదనపు ఛార్జీలు వసూలు చేయలేక రూ.వెయ్యి కోట్లకు పైగా, లీకేజీ కారణంగా రూ.24 కోట్లు, నిబంధనల ఉల్లంఘనల కారణంగా రూ.74 కోట్లు సింగరేణికి నష్టం చేశారని కవిత చెప్పారు. ఈ విషయాన్ని కాగ్ నివేదిక వెల్లండించిందని తెలిపారు. సింగరేణి ఓబీ కాంట్రాక్టర్లు, నాయకులు, అధికారులు, సింగరేణిలో బొగ్గు మింగిన వారిపై ముందు విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని నిలదీశారు.ప్రభుత్వం దాదాపుగా రూ.47 వేల కోట్లు సింగరేణికి బకాయిలు చెల్లించకపోవటంతోనే ఆ సంస్థ నిర్వహణ భారంగా మారిందని కవిత తెలిపారు. ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తే ఆ డబ్బుతో వచ్చే వడ్డీతో సంస్థ సజావుగా సాగుతుందన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెళ్లి ప్రభుత్వంతో మాట్లాడగానే సింగరేణిలో బొగ్గు ప్రొడక్షన్ తగ్గించారని కవిత చెప్పారు. సింగరేణిలో డింపెండెంట్ ఉద్యోగాలు, అలియాస్ పేర్ల అంశం, పాత వీఆర్‌ఎస్ స్కీమ్ ను కొనసాగించాలనీ, మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలనీ, గతంలోనే వైద్య పరీక్షల్లో పాసైన 350 మంది అభ్యర్థులకు పోస్టింగ్‌లు ఇవ్వాలనీ, ఖాళీగా ఉన్న క్లర్క్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. లైఫ్ రిస్క్ సెక్టార్‌గా సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు ఇన్‌కం ట్యాక్స్ మినహాయింపు ఇవ్వాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుంటే సింగరేణి పరిరక్షణ కోసం మరో ఉద్యమం చేపడతామని ఆమె హెచ్చరించారు.ఈ సమావేశంలో "కేంద్రం లేబర్ కోడ్‌కు సంబంధించి తెచ్చిన నాలుగు నల్ల చట్టాలను అమలు చేసేది లేదని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలి. అసెంబ్లీలో తీర్మానం చేయాలి. మెడికల్ బోర్డును మానవతా దృక్పథంతో ఆలోచించి వెంటనే ఏర్పాటు చేయాలి. పెండింగ్ కేసులు పరిష్కరించాలి. అలియాస్ నేమ్స్ సమస్యను పరిష్కరించాలి. వీటికి లీగాలిటీ వర్తించదు. పొలిటికల్ విల్ ఉంటే సమస్య పరిష్కారం చేయవచ్చు. సింగరేణి సంస్థ అల్ట్ మిన్ కంపెనీతో కంపెనీతో రూ.2,250 కోట్లతో చేసుకున్న ఒప్పందంపై శ్వేత పత్రం విడుదల చేయాలి.

# రబీ చివరి పంటలకు నీరందించాలి

**జలాశయాల్లో పూడికతీత పనులు చేపట్టాలి**

**తాగునీటి కోసం నరివడా నీటిని నిల్వచేయండి : అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం**



హైదరాబాద్ :తెలంగాణ కెరటం:రాష్ట్రంలో చివరి దశలో ఉన్న రబీ పంటలకు నీరందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లోని జలసౌధలో రబీ పంటలకు నీరు, జలాశయాలలో పూడికతీత తదితర అంశాలపై నీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. పంటలు ఎండిపోకుండా అన్ని ప్రధాన, మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్ట్‌ల్లో అందుబాటులో ఉన్న నీటిని గరిష్టంగా వినియోగించాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక పరిస్థితుల మేరకు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలో సాగులో ఉన్న 6.30 లక్షల ఎకరాల పంటలకు రబీ సీజన్‌లో ఇప్పటివరకు సాగునీటి సౌకర్యం కల్పించామనీ, కొన్ని చోట్ల చివరి దశలో ఉన్న పంటలకు నీరందించాలని ఆదేశించారు. ఈ సీజన్‌లో తాగునీటి అవసరాలను తీర్చడానికి అన్ని చెరువులను నింపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జూరాల ప్రాజెక్ట్‌లో ప్రస్తుతం 1.66 టీఎంసీల నీటి నిల్వ ఉందనీ, నారాయణపూర్ ద్వారా రావాల్సిన 0.5 టీఎంసీలు సకాలంలో రాకపోతే కొరత ఏర్పడే అవకాశం ఉందని అధికారులు మంత్రికి వివరించారు. గత సంవత్సరం కర్ణాటక నుంచి ఒక టీఎంసీ నీటిని సమకూర్చామని గుర్తు చేశారు. జూరాల రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, జలాశయాల్లో పూడికతీత సాధ్యాసాధ్యాల సమాచారంతో కూడిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# తెలంగాణ భవన్‌లో జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

హైదరాబాద్:తెలంగాణ కెరటం: హైదరాబాద్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి బీఆర్‌ఎస్‌ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, కొప్పుల ఈశ్వర్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, బీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడ్డ విషయాలను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్ల శశిధర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేందర్, కె కిషోర్‌గౌడ్, జెడ్పీ మాజీ చైర్మెన్ తుల ఉమ, మహిళా నాయకురాలు సుమిత్ర, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, విద్యార్థి నాయకులు హరిబాబు, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# థార్ ఎడారిలో.. ముడి చమురు

## 1991లో వెలుగులోకి చమురు

బికనేర్‌నాగౌర్ సబ్ బేసిన్‌లో ఉన్న బఘేవాలా చమురు క్షేత్రం భారతదేశంలోని కొన్ని చమురు క్షేత్రాల్లో ఒకటి. ఆయిల్ ఇండియా 19 బావులలో సీఎస్ఎస్(సైక్లిక్ స్టీమ్ స్టిమ్యులేషన్) కార్యకలాపాలను పూర్తి చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే సుమారుగా 72 శాతం పెరుగుదల. 1991లో ఈ ప్రాంతంలో చమురును గుర్తించారు. 200.26 చదరపు కి.మీ విస్తీర్ణంలోని థార్ చమురు క్షేత్రంలో 52 బావులు ఉండగా, 33 పనిచేస్తున్నాయి.

ఆయిల్ సంక్షోభం వేళ ఊరట

రోజు 1202 బ్యారెళ్లు వెలికితీత

ఉత్పత్తిని పెంచాలని కేంద్రం నిర్ణయం

3

అమెరికాఇరాన్ యుద్ధ సమయం వల్ల చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలు పెట్రోల్, డీజిల్ కోసం అల్లాడుతున్నాయి. మన దేశంపై పెద్దగా ప్రభావం లేకున్నా, దీర్ఘకాలం ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం భారత్ కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. తెలంగాణ కెరటం:

## భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ





తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి ఏప్రిల్06 భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు కూంద్రు నరసింహులు, భారతీయ జనతా పార్టీ మండల మాజీ అధ్యక్షులు సతీష్ ముదిరాజ్, మండల జనరల్ సెక్రెటరీ అంజన్ కుమార్, రాజశేఖర్, మండల నాయకులు కృష్ణ, రామకృష్ణ, వెంకటేష్, కార్తిక్, మల్లేష్, మధు, ప్రభాకర్ గౌడ్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాచవాని సింగారం లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



(తెలంగాణ కెరటం) ఘట్‌కేసర్ ప్రతినిధి / ఏప్రిల్ 6: బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాచవాని సింగారం అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు. స్వతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాచవాని సింగారం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నాగులపల్లి నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి దళిత నాయకులు ప్రజలు పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దేశ ఉపప్రధానిగా, కార్మిక, రక్షణశాఖ మంత్రిగా పని చేశారని తెలిపారు. ఆయన సేవలు ఎన్నటికీ మరవలేనివని, ప్రతీ ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల జంగయ్య, పెరుమండ్ల సుదర్శన్, చుంచు నర్సింగరావు, సుంచు యాదగిరి, కిన్నెర రవీందర్, ఏర్పుల గిరిబాబు, గ్యార వెంకటేష్, కిన్నెర రత్నాకర్, మంద రాజు, పెరుమండ్ల ప్రభాకర్, కిన్నెర ప్రవీణ్, బండిరాల మధు, సందుపట్ల రాజు, గ్యార మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలి నంగునూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా ప్రతినిధి పద్మశాలి సమాజ ఉన్నతికి ఎల్లప్పుడూ తమ పూర్తి సహకారం ఉంటుందని నంగునూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పద్మశాలి సమాజంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా నామినేట్ అయిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ , గ్రామ కార్యదర్శి సూరం నితీష్ కుమార్ ని పద్మశాలి సమాజం ఘనంగా సన్మానించింది. అనంతరం సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. పద్మశాలీల అభివృద్ధికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పేదరికంలో ఉన్న పద్మశాలీలకు తన వంతు సహాయ సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామ కార్యదర్శి సూరం నితీష్ కుమార్ గారు కూడా మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, సమాజ పురోగతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, దాసరి రవి కుమార్, రచ్చ సిద్దు, ఆకుపత్తి రాము, దాసరి రాజు, దాసరి రామలింగం, బింగి రవీందర్, సాదుల నరేందర్, సాదుల రాజు, బొజ్జ శ్రీనివాస్, బొజ్జ మహేశ్, చిప్ప శ్రీధర్, హరిప్రసాద్, భాను, వినోద్, శ్రీను, శశి, రాజు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**కొర్రెముల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జేఏసీ చైర్మన్ గ్యార గోవర్ధన్**



(తెలంగాణ కెరటం) ఘట్‌కేసర్ ప్రతినిధి /ఏప్రిల్ 6: పోచారం డివిజన్ కొర్రెములలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి గ్యార గోవర్ధన్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా, భారత ఉప ప్రధానిగా ఆయన ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. 1935లో దళితుల సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ స్థాపనలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించాడని తెలిపారు. సుదీర్ఘ కాలం కేంద్ర మంత్రిగా పని చేసిన జగ్జీవన్‌రామ్ వ్యవసాయం, సమాచార, ప్రసార శాఖలను సమర్థవంతంగా నిర్వహించిన గొప్ప రాజకీయ వేత్తని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ, కుర్రి లక్ష్మయ్య, శ్రీను మేస్త్రి , బిజెపి సీనియర్ నాయకులు పోలగొని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు శ్రీనివాస్ నగర్ కాలనీ వాసుల ముందడుగు



(తెలంగాణ కెరటం) ఘట్కేసర్ ప్రతినిధి / ఏప్రిల్ 6: పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు కాలనీలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులు నడుం బిగించారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్, 8వ డివిజన్ పోచారంలోని ఇస్మాయిల్ ఖాన్ గూడ పరిధిలో ఉన్న శ్రీనివాస్ నగర్ కాలనీలో ఆదివారం శ్రీనివాస్ నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచారం ఐటి కారిడార్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, మేడ్చల్ జిల్లా బిఎస్పీ అధ్యక్షుడు వల్లమల్ల ప్రవీణ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఇటికల కృష్ణ రెడ్డి, పోచారం డివిజన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బద్రి హేమంత్, మేడ్చల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు గోంగోళ్ళ



బాలేష్, మరియు మోత్కూర్ మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ నల్ల మధు ముఖ్య అతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ..గత నాలుగేళ్లుగా కాలనీలో సరైన పార్కు సౌకర్యం లేక పిల్లలు రోడ్లపై ఆడుకుంటూ ఇబ్బంది పడుతున్నారని, ఈ ప్లాంటేషన్ ద్వారా పార్కును సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టి, భావితరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించడమే లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ ప్రాంతాన్ని బతుకమ్మ, దసరా వంటి పండుగలకు వేదికగా మారుస్తామని, ఇందుకు దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దాతలు సైతం కాలనీ అభివృద్ధికి తమ వంతు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత. శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులు చేస్తున్న ఈ కృషి అభినందనీయమని ముఖ్య అతిథులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నగర్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ మహిళలు, పిల్లలు మరియు పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

**జిల్లాలో (204) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,**
**రబీ 25-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు,**
**సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి,జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.**



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి ఏప్రిల్ 6 ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో (204) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు,సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, మిల్లర్లు, కాంట్రాక్టర్లతో రబీ 25-26 సీజన్ ధాన్యం కొనుగోళ్ల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సీజన్లో సుమారు 2 లక్షల 60 వేల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అందుకు తగిన విధంగా జిల్లా యంత్రాంగం అన్ని విభాగాలు డిఆర్డిఏ, ఐకెపి, సహకార, వ్యవసాయ, రెవెన్యూ పోలీస్, మెప్మా, గిరిజన కార్పొరేషన్ అధికారులు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో కొనుగోళ్లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు, వచ్చే వారం నుండి జిల్లాలో కొనుగోలను ప్రారంభించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, టెంట్, టాయిలెట్, చైర్స్, వైద్య శిబిరాలు, కల్పించడం జరుగుతుందని, జిల్లాలో డిమాండ్కు అనుగుణంగా గన్ని సంచులు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు,జిల్లాలో ఐకెపి (52), ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ (143), గిరిజన కార్పొరేషన్ కోపరేటివ్ సంస్థ (8), మెప్మా (1), మొత్తం (204), కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, జిల్లాలో సీఎంఆర్ డెలివరీ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, మార్కెటింగ్ డిఎం వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ ఏడిఏ మురళి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మెప్మా ప్రాజెక్ట్ అధికారిని విజయ, అన్ని విభాగాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కూచిపూడి నృత్యం లో ప్రతిభను చాటిన మోక్ష ధృతి



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / ఏప్రిల్ 5: హైదరాబాద్ నగరంలోని బిర్లా ప్లానిటోరియంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించిన "శ్రీ సీతారామ కల్యాణ వైభోగం" సంగీత నృత్య నిరాజనం కార్యక్రమం కళా ప్రియులను ఆకట్టుకుంది. సాంప్రదాయ సంగీతం, నృత్యాలతో సాంస్కృతిక వాతావరణం నెలకొన్న ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ సీ నగర్ కు చెందిన ప్రముఖ కూచిపూడి నృత్య కళాకారిణి మోక్ష ధృతి తన అద్భుతమైన ప్రదర్శనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. రామాయణంలోని సీతారాముల కల్యాణ ఘట్టాన్ని



ఆధారంగా చేసుకొని ఆమె అందించిన నృత్య రూపకం భావప్రధానంగా, సాంప్రదాయ సౌందర్యంతో నిండినదిగా నిలిచింది. ప్రత్యేకంగా ఆమె అభినయం, లయబద్ధత, అంగికాభినయాలు ప్రేక్షకుల ప్రశంసలను అందుకున్నాయి. ఈ సందర్భంగా మోక్ష ధృతిని "కోదండ రామ అవార్డు"తో పాటు జ్ఞాపికతో సత్కరించారు. ఆమె ప్రతిభను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయిలను చేరాలని ఆశీర్వదించారు. కళా సాహిత్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువ కళాకారులకు మంచి వేదిక కల్పించబడుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రసమయి అధ్యక్షులు ఎం.కే. రాము, తెలంగాణ జాగృతి ఫౌండేషన్ అధ్యక్షులు పద్మ వెంకటేష్, స్నాగీతికా కళానిలయం అధ్యక్షులు అనిత ప్రియదర్శిని, కవి-గాయకులు మరియు ఓయూ జేఏసీ నాయకులు దరువు అంజన్న, ఓయూ ప్రొఫెసర్ జయశ్రీ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు కార్యక్రమాన్ని అభినందిస్తూ తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.





**బాసరలో పోలీసుల నిషేధాజ్ఞలు.. భక్తులకు తప్పని ఇక్కట్లు**

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బాసరలో పోలీసులు కట్టుదిట్టమైన బంధువు ఏర్పాటు చేయడంతో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు ఇప్పాకట్లకు గురయ్యారు. ఉదయం 8:30 గంటల నుండి భక్తులకు దర్శనాలు నిలిపివేసి మధ్యాహ్నం సీఎం వెళ్లే వరకు నిషేధజ్ఞలు విధించారు. ఆలయ సముదాయంలోని దుకాణాలతో పాటు, బాసరలోని షాపులు, వ్యాపార సముదాయాలను మూసి ఉంచారు. దీంతో ఆలయ పురవీధులు నిర్మానుష్యంగా కనిపించాయి. మీడియాకు సైతం అనుమతించకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

# ₹220 కోట్లతో.. భూమి పూజ

బాసర ఆలయాభివృద్ధి
సీఎం రేవంత్ శ్రీకారం

- కుటుంబ సమేతంగా అమ్మవారికి పూజలు
- మనవడికి ఆలయ సన్నిధిలో అక్షర శ్రీకారం
- గోదావరి పుష్కరాల పనులు వేగవంతం చేయాలి
- హాజరైన డిప్యూటీ సీఎం బట్టి, మంత్రులు జూపల్లి, కొండా సురేఖ

**తెలంగాణ కెరటం:** ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా సోమవారం బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చదువుల తల్లి కొలువైన బాసర క్షేత్రాన్ని, ఆలయ పుర వీధులను పరిశీలించిన సీఎం రేవంత్ తన మనవడికి అక్కడే అక్షర శ్రీకార పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి సీఎం కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందించారు. బాసర సరస్వతి ఆలయానికి ఇక మంచి రోజులు రానున్నాయని, సరస్వతీ పుత్రునిగా రేవంత్ రెడ్డి ఇక్కడికి రావడం సంతోషంగా ఉందన్నారు.

**₹220 కోట్ల పనులతో అభివృద్ధి పనులకు భూమి పూజ**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో బాసర ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణం, జీర్ణోద్ధరణకు సంబంధించి పనులను పరిశీలించారు. వేద మంత్రోరణల నడుమ రూ. 220 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. కొత్తగా నిర్మించే ఆలయ శిఖరాలు, మాడవీదుల అభివృద్ధి పనులు, ఆలయ ప్రాంగణ విస్తరణ అభివృద్ధి పనులకు మంత్రి భూమి పూజ చేశారు. వచ్చే ఏడాది నిర్వహించే గోదావరి పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, బాసర క్షేత్రాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఆలయ అభివృద్ధి పనులను 60వేల చదరపు అడుగులకు విస్తరించేలా మాస్టర్ ప్లాన్ కు ఆమోదం తెలిపారు. సీఎం రేవంత్ వెంట డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యే రామారావు పటేల్, కలెక్టర్ అభిలాష అభినయ్, దేవదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు పాల్గొన్నారు.



# థార్ ఎడారిలో.. ముడి చమురు

## ఆయిల్ సంక్షోభం వేళ ఊరట

- రోజు 1202 బ్యారెళ్లు వెలికతీత
- ఉత్పత్తిని పెంచాలని కేంద్రం నిర్ణయం



**తెలంగాణ కెరటం:** అమెరికాఇరాన్ యుద్ధ సమయం వల్ల చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాలు పెట్రోల్, డీజిల్ కోసం అల్లాడుతున్నాయి. మన దేశంపై పెద్దగా ప్రభావం లేకున్నా, దీర్ఘకాలం ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే మాత్రం భారత్ కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఈ నేపథ్యంలోనే భారత్ తన ''థార్'' ప్రణాళికను అమలు చేస్తోంది. థార్ ఎడారి ప్రాంతంలో ఉన్న చమురు క్షేత్రాల నుంచి ముడి చమురు ఉత్పత్తిని పెంచింది. రికార్డ్ స్థాయిలో 1202 బ్యారెళ్ల ముడి చమురును జోధ్ పూర్ ఆయిల్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి చేస్తోంది. గతేడాది ఇక్కడి నుంచి రోజుకు 705 బ్యారెళ్ల ఉత్పత్తి మాత్రమే జరిగేది. ఈ సంక్షోభం నేపథ్యంలో గతేడాది కన్నా 70 శాతం అధిక చమురు ఉత్పత్తిని పెంచింది. ఆయిల్ ఇండియా, జైసల్మేర్‌లోని బఘేవాలా చమురు క్షేత్రం నుండి ముడి చమురును ట్యాంకర్ల ద్వారా గుజరాత్‌లోని మెహసానాలో ఉన్న ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ ప్లాంట్లకు రవాణా చేస్తుంది. అక్కడి నుండి, ఆ ముడి చమురును పైప్‌లైన్ ద్వారా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నిర్వహిస్తున్న కోయాలి రిఫైనరీకి రవాణా చేస్తారు. 202526 ఆర్థిక సంవత్సరం ఆయిల్ ఇండియా తన రాజస్థాన్ ఫీల్డ్ నుంచి 43,773 మెట్రిక్ టన్నుల ముడి చమురును ఉత్పత్తి చేసింది. ఈ ఏడాది 32,787 మెట్రిక్ టన్నుల కన్నా ఎక్కువ ఉత్పత్తి చేస్తోంది. థార్ ఎడారిలోని చమురు ఈ సమయంలో కీలకంగా మారుతోంది.

**1991లో వెలుగులోకి చమురు**

బికనేర్‌నాగౌర్ సబ్ బేసిన్‌లో ఉన్న బఘేవాలా చమురు క్షేత్రం భారతదేశంలోని కొన్ని చమురు క్షేత్రాల్లో ఒకటి. ఆయిల్ ఇండియా 19 బావులలో సీఎస్ఎస్(సైక్లిక్ స్టీమ్ స్టిమ్యులేషన్) కార్యకలాపాలను పూర్తి చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే సుమారుగా 72 శాతం పెరుగుదల. 1991లో ఈ ప్రాంతంలో చమురును గుర్తించారు. 200.26 చదరపు కి.మీ విస్తీర్ణంలోని థార్ చమురు క్షేత్రంలో 52 బావులు ఉండగా, 33 పనిచేస్తున్నాయి. ఆయిల్ ఇండియా 2018లో తొలిసారిగా సీఎస్ఎస్ టెక్నాలజీని ప్రారంభించింది. ఈ క్షేత్రం నుంచి భారీ స్థాయిలో వెలికితీతకు వీలవుతుంది.

తెలంగాణ కెరటం
తెలుగు దిన పత్రిక
మంగళవారం 07.04.2026

# నాగారంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే బిజెపి లక్ష్యం





తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 06) మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నాగారం డివిజన్‌లో పెద్ద ఎత్తున బీజేపీ జెండాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ "ఛీఫ్అశీఅ ఖీఅతీర్" అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతుందని తెలిపారు. 47 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీ నాయకులు, కార్యకర్తల త్యాగాల వల్లే ఈరోజు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బీజేపీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. " సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే భావంతో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే పార్టీ లక్ష్యమని చెప్పారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి అంత్యోదయ సిద్ధాంతాన్ని గుర్తు చేస్తూ, సమాజంలోని చివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ పథకాలు చేరాలనే లక్ష్యంతో బీజేపీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాగారం డివిజన్ ను బీజేపీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నాగారం డివిజన్‌లో సుమారు 20 బూత్‌లలో జెండాలు ఎగరవేయడం పార్టీ ఎదుగుదలకు మంచి పరిణామమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుధవరం లక్ష్మి, మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్ ,మాజీ పీఎస్ఎస్ డైరెక్టర్ కొండేటి ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మిడి బుచ్చిరెడ్డి, రామారం మహేందర్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు వల్లల శ్రీనివాస్ గౌడ్, ఎలసాని నాగరాజ్ యాదవ్, కార్యదర్శి బోల్లపు సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, నాయకులు శంకర్ రెడ్డి , జమ్మల శంకర్ తాటకొండ రవీందర్,బుధవరం వేణుగోపాల్, రవీందర్ రెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి, నెల్లుట్ల నవీన్, మంచాల మహేందర్, జూపల్లి నరేష్, అక్కల సురేష్, భువనేశ్వరి, విజయలక్ష్మి, ముద్రగణం శ్రీనివాస్ యాదవ్, సూర్వి రాజు, రమాదేవి, షాజీ, కృష్ణ చారి, విజయ్, సతీష్ , శ్రీకాంత్ యాదవ్, బూత్ అధ్యక్షులు శంకర్ ముదిరాజ్, కత్తురోజు అశోక్ చారి, వెంకట చారి, గుమ్మడి చంద్ర రెడ్డి, యాదగిరి, మహేష్, సంజయ్, కుమార్ యాదవ్, పొట్ట సుధాకర్, మల్యాల మధు, రఘు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మండలంలో ముమ్మరంగా టీబీ నిర్ధారణ పరీక్షలువైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో టీబీ (క్షయ) వ్యాధి నిర్మూలనలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం ప్రత్యేకంగా కళ్లే నమూనాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది గ్రామ గ్రామాన పర్యటించి అనుమానితుల నుండి నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి మొత్తం 58 శాంపిల్స్‌ను సేకరించి, తదుపరి పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్రానికి పంపినట్లు తెలిపారు. టీబీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రెండు వారాలకు మించి దగ్గు ఉన్నవారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. **ఉచిత చికిత్స మరియు ప్రోత్సాహకం:** పరీక్షల్లో టీబీ నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం తరపున 6 నెలల పాటు ఉచితంగా మందులు అందజేస్తామని డాక్టర రవి తెలిపారు. వీటితో పాటు రోగి పోషకాహారం కోసం ప్రభుత్వం ప్రతి నెలా నిక్షయ్ పోషణ్ యోజన కింద ఆర్థిక ప్రోత్సాహకాన్ని నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ఓ మంగమ్మ, సూపర్వైజర్లు ఆచార్యులు, లక్ష్మి కుమారి, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ల్యాబ్ టెక్నీషియన్ అనిత, ఆశా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# తేదీ 6 ఏప్రిల్ 2026 సోమవారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎన్ ఫార్మా మరియు సేఫూ టెక్నాలజీస్ హైదరాబాద్ కంపెనీలు జాబు మేళా నిర్వహించడం జరిగినది



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6: ఇట్టి మేల ఇట్టి జాబ్ మేళాకు అధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యారు వారికి రాత పరీక్ష మరియు ఇంటర్వ్యూ నిర్వహించారు సుమారుగా 50 మంది అభ్యర్థులు ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీకి ఎంపిక కావడం జరిగినది మరియు ఐటిఐ అభ్యర్థులు నలుగురు ఎంపిక కావడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి శ్రీ షేక్ సలాం, కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి జయ కుమారి , ఐటీ అసోసియేట్ జిల్లా కలెక్టరేట్ శ్రీ కాంత్ ఎంఎస్ఎన్ ఫార్మా హెచ్ ఆర్ శ్రీ సీతారాం శిరీష రవి మరియు కళాశాల సిబ్బంది సంతోష్ రెడ్డి సాయినాథ్ ప్రవీణ యోగిత పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సీతారాం ఎంపిక చేయబడిన అభ్యర్థులకు ఉద్యోగ శిక్షణతో పాటు టిష్యూ వారి సౌజన్యంతో డిగ్రీ విద్యను అందిస్తామని తెలియజేశారు. మరియు ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తామని తెలియజేశారు శ్రీకాంత్ ఎంపీసీ చదివి ఎఅపసెట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచిత ఇంజనీరింగ్ విద్యా హాస్టల్ వసతి కల్పిస్తామని మరియు భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల కామారెడ్డి లో నిర్వహిస్తామని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తు కార్యక్రమాలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసి అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తమ కళాశాల ముందంజలో ఉంటుందని మరియు విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లీష్ పైన శిక్షణ ఇస్తామని డిజిటల్ బోధన చే స్తామని తెలియజేశారు జిల్లా నోడల్ అధికారి సలాం ధన్యవాదాలు తెలియజేస్తూ అభ్యర్థులు మంచి నైపుణ్యాలను నేర్చుకోవాలని ఉద్యోగాలు సంపాదించాలని వారికి స్ఫూర్తి నింపారు.



# గడిల నరేష్ ఆధ్వర్యంలో బిజెపి లో పలువురు చేరిక



ఖమ్మం ఏప్రిల్ 6 (తెలంగాణ కెరటం): భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఖమ్మం 1 టౌన్ పరిధిలో 25,42,18,22,23 డివిజన లకు చెందిన వేరేబోయిన పార్వతి, ఎడవెల్లి సందీప్, నాయుడు శేఖర్, అనూష, భాజోజి కుమార్, చెరుకూరి హరికృష్ణ , దాసరి శ్రీనివాస్ లు బిజెపిలో చేరారు. ఆ పార్టీ 1 టౌన్ అధ్యక్షులు గడిల నరేష్ వారిని పార్టీ కండువా కప్పి, పార్టీలో ఆహ్వానించారు. ఈసందర్భంగా గడిల నరేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ సేవ , సుపరిపాలన పైన ఆకర్షతులై వారంతా బిజెపిలో చేరారని తెలిపారు. రాబోయే రోజుల్లో 1 టౌన్ లో పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తామని ,ఇలాంటి మంచి రోజున జాయిన్ అవటం చాలా ఆనంద దాయకం అని హర్షం తెలియచేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్తా, జిల్లా నాయకులు పోటీమూతి జనార్ధన్, మండల పదాధికారులు పొట్టిమూతి వాణి, తుమ్మ ఇందు, బాలి బిందు, మేడ సంపత్, నాగవెల్లి ఉదయలక్ష్మి, లోడంగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మీన వోలు లోరెండు తెలుగు రాష్ట్రాల మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



ఖమ్మం , ఏప్రిల్ 6 (తెలంగాణ కెరటం): జిల్లా కేంద్రం లో గల మధిర నియోజకవర్గం పరిధిలోని ఎరుపాలెం మండలం మీన వోలుగ్రామంలో ఆదివారం ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల మెగా టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నవెంట్ ప్రారంభమైంది. రెండు తెలుగు రాష్ట్రాల నుండి మొత్తం 60 క్రికెట్ టీంలు ఈ టోర్నవెంట్‌లో పాల్గొననున్నాయి. మీనవోలు గ్రామంలోని పిల్లి బోసు గ్రౌండ్ లో ఈ క్రికెట్ గవర్నమెంట్ ఘనంగా ప్రారంభం కాగా తొలి రోజు మూడు క్రికెట్ టీమ్ ల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈరోజు వలె ప్రతి రోజు మూడు టీములు మధ్య పోటీలు జరుగుతుంటాయి. తొలి రోజు జరిగిన టోర్నమెంట్ లో ఎరు పాలెం మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం క్రికెట్ టీం , మధిర మండలంలోని ఇల్లూరుటీమ్ మధ్య పోటీ జరగగాబుచ్చిరెడ్డిపాలెం గెలిచింది. . మీనవోలు టీం ఖమ్మం ఈగల్ టీం మధ్య పోటీ జరగగా ఖమ్మం ఈగల్ టీం విజేతగా నిలిచింది. మధిర కు చెందిన బిస్మిల్లా క్లబ్‌టీమ్, సన క్రికెట్ క్లబ్ మధ్య జరిగిన పోటీలోజరిగిన పోటీలో సన విజయం సాధించింది. ఆఖరి మూడవ మ్యాచ్ గంపలగూడెం , మధిర ముస్లిం కాలనీ క్రికెట్ టీం ల మధ్య జరిగిన పోటీలో ముస్లిం కాలనీ గెలుపొందింది. ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ ఇ షా తీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ .హుస్సేన్ సాహెబ్ లు ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించగా కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల ముస్లిం ఐక్య సంఘం నాయకులు , పలువురు గ్రామ పెద్దలు , పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మరిపెడ మండలాన్ని డ్రగ్స్ రహిత మండలం గా మార్చాలి సిపిఐ(మం) మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్థానిక ప్రజా సంఘాల భవనంలో కామ్రేడ్ బాణాల రాజన్న అధ్యక్షతానా జరిగిన సమావేశంలో మధు పాల్గొని అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మరిపెడ మండలంలోని గిరిజన తండాలుగా ఉన్నటువంటి నీళ్ల కుర్తి తండాలు, ఆల్లగడ్డ తండా, , గమ్య తండా, నేతవత్ తండా, మరీ ముఖ్యంగా మున్సిపాలిటీ కేంద్రం లో ఇలా డ్రగ్స్ మాఫియా విపరీతంగా నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు, దీనికి పూర్తిగా అడిక్ట్ అవుతున్నవారు ఇంటర్ నుంచి డిగ్రీ విద్యార్థులు అని తెలియజేశారు, ఎక్స్చేంజ్ అధికారులు, అదేవిధంగా లోకల్ పోలీసులు దీని మీద ఖచ్చితమైన నిఘా పెట్టినప్పటికీ, పూర్తిస్థాయిలో డ్రగ్స్ కంట్రోల్ కావడం లేదని విచారణ వ్యక్తం చేశారు, ఇప్పటికైనా , ప్రభుత్వ యంత్రాంగం అధికారులు, ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో మరో ప్రజా పోరాటం తప్పదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న, మండల కమిటీ సభ్యురాలు ఐద్వా మండల కార్యదర్శి దొంతు మమత, వడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బుడియా బాపు జాతర

**బంజారాల ఆచారాలను కాపాడుకోవాలి**

**జేఏసీ వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్..**



భద్రాది కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 06 (తెలంగాణ కెరటం): బంజారాల సంస్కృతి సాంప్రదాయాలు వారి ఆచారాలను ఎల్లప్పుడూ పాటించాలని బంజారా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ వీరు నాయక్ కోరారు. సోమవారం లక్ష్మీదేవి పల్లి మండలంలోని మునియా తండాలో జరిగిన బూడియా బాపు జాతరలో ఆయన పాల్గొన్నారు. బట్టు సోమిలి, నాను దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జాతరలో పలువురు సాధువులు కలిసి భజనలు, పూజలు, భోగ్ బండారో ఘనంగా నిర్వహించారు. మహబూబాద్ జిల్లా మన్యగూడెం, బూడియా బాపు ఆలయం నుండి రాగు సాదు, శిష్య బృందం సాధులు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది గుడియా బాపు జాతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గణేష్ మహారాజ్ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మునియ తండా బట్టు సోమలి, నాను, రఘు సాదు, బాలాజీ సాదు, వాళ్లు సాదు, సక్రాం సాదు, మీటీయా సాధు, రెడ్డి సాదు, భద్రు సాదు, అనూష మాత తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్లను వేయించిన కౌన్సిలర్ దీన ప్రవీణ్



తెలంగాణ కెరటం ఏప్రిల్ 06 జిన్నారం మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో 18 వార్డు కౌన్సిలర్ దీన ప్రవీణ్ ఆధ్వర్యంలో గతంలో ఉన్న పెండింగ్ సిసి రోడ్డు పనులను వేయించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్ తోట సంజీవ యనగండ్ల నరేందర్ గోకర్ శ్రీనివాస్ గౌడ్ బాల్ రెడ్డి శంకరయ్య పల్నాటి భాస్కర్ పాల్గొన్నారు

## జిరామ్ జి చట్టం రద్దు చేయాలి రైతు సంఘం డిమాండ్

**రైతుల సమస్యలపై ఏఐకేఎంఎస్ కీలక తీర్మానాలు**

**అకాల వర్షాల నష్టంపై రైతులకు వెంటనే సహాయం కోరింపు**




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6: కామారెడ్డి పట్టణంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు సుర నర్సయ్య అధ్యక్షత వహించారు. రైతాంగ సమస్యలపై విస్తృతంగా చర్చిస్తూ పలు కీలక తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సుర నర్సయ్య మాట్లాడుతూ ముఖ్యంగా అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంటలు నేలమట్టం అవుతున్నాయని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి నష్టాలను అంచనా వేయాలని కోరారు. వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాలని అన్నారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి పథకంలో కేంద్రం తీసుకొచ్చిన జిరామ్ జి చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ 2005 పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. నూతన విద్యుత్ విధానాన్నివిరమించుకోవాలని, విత్తన చట్టాన్ని కూడా రద్దు చేయాలని కోరారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ స్థలాలు, ఇళ్లు ఇవ్వడంతో పాటు భూములు ఉన్నవారికి పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొమ్మట రంజిత్, సభ్యులు హిమామ్, అషాచి, షేక్ అషాచి, కరీం మహమ్మద్, సంగీత, నవీన, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్ వచ్చి సర్వే చేయడం లేడని జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన భవాని పేట గ్రామానికి చెందిన గంగని చిన్న నర్సింలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6: సర్వే చేయాలని రెండుసార్లు మీ సేవలో చలాన్స్ కట్టడం జరిగిందని, సర్వేయర్ వచ్చి సర్వే చేయడం లేదని జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన భవాని పేట గ్రామానికి చెందిన గంగని చిన్న నర్సింలు. ఈ సందర్భంగా గంగాని చిన్న నర్సింలు మాట్లాడుతూ మా యొక్క సర్వేనెంబర్ 841/23 లో 2 ఎకరాల 37 గుంటల భూమి ఉందని, సర్వే చేయాలని రెండు సార్లు మీ సేవలో చలాన్ కట్టి పాల్వంచ ఎమ్మార్వో కార్యాలయంలో ఇవ్వడం జరిగిందని, చలాన్స్ కట్టి నాలుగైదు నెలలు అవుతుందని, సర్వేయర్ మాభూమి వద్దకు వచ్చి వెళ్లిపోవడం జరిగింది గాని , మాభూమిలో సర్వే చేయడం లేదని ఇటి విషయం పైన ఈ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు నా భూమిలో సర్వే చేయించాలని కోరుతున్నాను అన్నారు.

## ప్రజావాణికి 154 దరఖాస్తులు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6: ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజవాణి కార్యక్రమం లో కలెక్టరేట్ లోని సమావేశం మందిరం లో ఏర్పాటు చేసిన ప్రజవాణి లో 154 దరఖాస్తు లు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఆయా శాఖల కు సంబందించిన దరఖాస్తు లు సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని అన్నారు.

## ప్రజావాణిలో స్వీకరించిన అర్జీలను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలి
## సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదేశాలు





తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఏప్రిల్ 06) ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ చంద్రావతి తో కలిసి కలెక్టరు (177) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఎస్ఎస్సి ఇంటర్మీడియట్ - పబ్లిక్ ఎక్సమినేషన్స్ ఏప్రిల్ - 2026

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6: తేది:06.04.2026 రోజు మధ్యాహ్నం 01.00 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో టాస్ ఎస్ఎస్సి & ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా అధికారుల సమీక్ష సమావేశం ఇడొక్, కామారెడ్డి నందు నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టాస్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించాలని సూచించారు మరియు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చేసుకోకుండా చూడాలని ఆదేశించడం జరిగింది. పరిక్షలు తేది 20.04.2026 నుండి 27.04.2026 వరకు నిర్వహించడంజరుగుతుంది. పదవ తరగతికి -- 06 మరియు ఇంటర్మీడియట్ కి -- 08 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ , జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు , జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, డిపో మేనేజర్ టీజీఎస్ఆర్టీసీ, సి టీజీఎన్పీడీసీఎల్, పోస్టల్ డిపార్ట్మెంట్, డి యండహెచ్ ఓ, డి టి ఓ, డీపీవో & డీపీఆర్ ఓ గార్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.






## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6 మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (స్థానిక సంస్థలు), రెవెన్యూ అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.అనిల్ కుమార్, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తొర్రూరు, మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, క్రిష్ణవేణి లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులతో కలెక్టర్ స్వయంగా ఫిర్యాదులు తీసుకొని వారి యొక్క వినతులను సవివరంగా విని సంబంధిత విభాగాల అధికారులకు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని విభాగాల జిల్లా అధికారులు ప్రతి సోమావారం నిర్వహించే ప్రజావాణి కి తప్పక హాజరు కావాలని లేనిచో శాఖాపరమైన చర్యలను ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఈ సందర్భంగా కురవి మండలం కంచెర్ల గూడెం గ్రామానికి చెందిన బి. కవిత తన భర్త అనారోగ్యం కారణంగా చనిపోయాడని ఆర్థికంగా ఇబ్బంది ఉందని వితంతు పెన్షన్ ఇప్పించి ఆదుకోవాలని కోరారు. కేసముద్రం మండలం తౌర్య తండా కు చెందిన శ్రీనివాస్ తాను గతంలో గ్రామంలో చేసిన వివిధ అభివృద్ధి పనులకు గాను ఎం బి ప్రకారం డబ్బులను ఇవ్వాలంటే తనకు కమిషన్ ఇవ్వాలని ప్రస్తుత సర్పంచ్ ఇబ్బంది పెడుతున్నారని తన సమస్యను పరిష్కరించి తన డబ్బులను ఇప్పించగలరని కోరారు. గూడూరు మండలం గుండెంగ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు తమ గ్రామంలో 90 శాతం మంది రైతులు వ్యవసాయం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, తమ గ్రామ క్లస్టర్ లో రైతులు 70 శాతానికి పైగా మొక్కజొన్న పంట పండించారని తాము ఉన్న ప్రాంతానికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం చాలా దూరంగా ఉందని మా గ్రామం నందు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలని కోరారు. ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామానికి చెందిన గుర్రం శివకృష్ణ తాను నిరుపేద వికలాంగుడినని మా గ్రామంలో పది సంవత్సరాలుగా రేషన్ డీలర్ ఇంచార్జి గా కొనసాగుతున్నారని అందువలన ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తనకు రేషన్ డీలర్ ఇంచార్జీ ఇప్పించి నా కుటుంబానికి సహాయం చేయాలని కోరారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వచ్చిన ( 195 ) దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ మధుసూదనరాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం,డి.పి.ఓ హరిప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. రవి రాథోడ్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, ఎస్సీ కార్పొరేషన్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కిరణ్ కుమార్, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి కిరణ్ కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, డి వై.ఎస్.ఓ జ్యోతి, డి.ఈ.ఓ రాజేశ్వర్, డి.డబ్ల్యూ ఓ సబిత, మెప్మా పి.డి విజయ, హౌసింగ్ అధికారి భీమ్లు, ఎస్.ఈ ఏన్.పి.డి.సి.ఎల్ విజేందర్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేందర్, జిల్లా ఉపాధి అధికారి రజిత, పరిపాలన అధికారి పవన్ కుమార్, భూభారతి జిల్లా కో.ఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త డంపు చేయడానికి మాకు డంపింగ్ యార్డ్ లేదు

## కీసర సర్కిల్ ఆఫీస్ ముందు స్వచ్ఛ ఆటో యూనియన్ కార్మికుల ఆవేదన





తెలంగాణ కెరటం మేడ్చల్ జిల్లా ప్రతినిధి( ఏప్రిల్ 06)శ్రీయుత గౌరవనీయులైన మల్కాజిరి జోనల్ కమిషనర్ గారికి మేము స్వచ్ఛ ఆటో టిప్పర్ ఇంటింటి చెత్త సేకరణ కార్మికులము తూముకుంట మున్సిపాలిటీ ప్రస్తుత కీసర మున్సిపల్ సర్కిల్ నెంబర్ 300 నందు ఇంటింటి చెత్త సేకరించే కార్మికులము. గత కొన్ని రోజుల నుంచి మాకు చెత్త డంపు చేయడానికి డంపింగ్ యార్డ్ లేదు గత కొన్ని రోజుల నుండి కార్మికులము డంపింగ్ యార్డ్ లేక ఇబ్బంది గురవుతున్నాము. సర్కిల్ మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కూడా పట్టించుకోవడం లేదు కావున మా యొక్క సమస్యను త్వరగా పరిష్కరించస్తారని కోరుతున్నాము మరియు అదేవిధంగా బొమ్మరాజుపేట సంబంధించినటువంటి సెత్త సేకరణ అక్కడున్నటువంటి స్థానిక కార్మికుడు సేకరిస్తూ ఉండగా కొంతమంది అధికారులు బయట వ్యక్తులకు అక్కడున్నటువంటి లియోని హోటల్ నందు చెత్త సేకరించుటకు వేరే వ్యక్తులను పంపించడం జరుగుతుంది కావున అక్కడ ఉన్నటువంటి స్థానిక బొమ్మరాజ్ పేటలో ఇంటింటి చెత్త సేకరిస్తున్నటువంటి కార్మికునికి తిరిగి ఉపాధి కల్పించాలని కోరుకోవడం జరుగుతుంది.

# చిరు సన్మానం చేసిన టౌన్ సి ఐ నరహరి



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6: నన్ను ఆప్యాయంగా పిలిచి ఒకసారి కలుస్తాను. అంటే కలువు అని నాకు చిరు సన్మానం చేశారు. నేను చేసిన సేవలు గుర్తు చేస్తూ మీ లాంటీ యువత సమాజానికి చాలా అవసరం అని సీఐ నరహరి సార్ అన్నారు. మేము 10మందికి మంచే చేయడానికి ఎల్లపుడు ముందుట ను మీ ఎర్రోళ్ల నరేష్ సైన్యసేన.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ పై విచారణ

## టీడబ్ల్యూజేఎఫ్ నేతలతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తగు చర్యల నిమిత్తం జిల్లా సహకార అధికారికి ఆదేశాలు






ఖమ్మం, ఏప్రిల్ 6 (తెలంగాణ కెరటం): ఖమ్మం ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా కొనసాగేందుకు ఆడిటింగ్ తో పాటు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ – హెచ్ 2843) విజ్ఞప్తిపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సానుకూలంగా స్పందించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణలో చోటు చేసుకుంటున్న అవకతవకలపై విచారణ నిర్వహించాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. గత పది సంవత్సరాలుగా జరుగుతున్న ఆర్థిక వ్యవహారాలపై జర్నలిస్టుల సమక్షంలో ఆడిటింగ్ చేపట్టాలని, ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికలు నిర్వహించాలని కోరటంతో తగు చర్యల నిమిత్తం జిల్లా సహకార అధికారికి రిఫర్ చేశారు. దీనికి ముందు ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకున్న పెడరేషన్ నాయకులు, ముఖద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ… గత పది సంవత్సరాలుగా ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో కొన్ని యూనియన్లు ప్రెస్ క్లబ్ కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా ఉండకుండా, జవాబుదారీతనం లేకుండా ఇష్టానుసారంగా ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని తెలిపారు. ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన వారి వివరాలు, ఆదాయం, ఖర్చులు, వాటికి సంబంధించిన రశీదులు, బిల్లులు చూపకుండా మోసపూరిత చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రెస్ క్లబ్ వార్షిక బడ్జెట్ పేరుతో విడుదల చేస్తున్న గణాంకాలలో పారదర్శకత లోపిస్తోందని అన్నారు. తప్పుడు లెక్కలతో ప్రెస్ క్లబ్ ప్రతిష్టను దిగదార్చుతున్నారని చెప్పారు. క్లబ్ కు సంబంధించిన నియమ నిబంధనలు ఏవీ ఖమ్మం ప్రెస్ క్లబ్ విషయంలో అమలు కావడం లేదని అన్నారు. 300 మందికి పైగా జర్నలిస్టులకు చెందిన ఖమ్మం ప్రెస్ క్లబ్ వ్యవహారాలపై చాలా కాలంగా కొందరు అనధికారిక పెత్తనం చేస్తూ… అవకతవకలకు పాల్పడుతున్నారని, అటువంటి వారిపై చర్యలు తీసుకునేంత వరకు టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం చేస్తూనే ఉంటుందని ప్రకటించారు. ప్రెస్ క్లబ్ నిర్వహణ పారదర్శకంగా కొనసాగేందుకు ఎన్నికల నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, జిల్లా నాయకులు కూరాకుల గోపీ, నలుబోల మధుశ్రీ, షేక్ జానీపాష, దగ్గుబాటి మాధవరావు, గణేష్, ఫయాజ్, అర్షద్, కొరకొప్పుల రాంబాబు, గోపీ, కె. కిరణ్, యాకూబ్ పాష, పాష, యూసుప్, నాగలక్ష్మీ, ఉపేందర్, ప్రసాద్, షకీల్, సతీష్, పవన్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక పునరావాస పథకం కింద 2 యూనిట్లను ట్రాన్స్జెండర్ లకు మంజూరు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6: చేయడం జరిగింది. కలెక్టర్ శ్రీ.ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా రూ.75000/- చెక్కులను ఇద్దరు ట్రాన్స్జెండర్ లకు పంపిణీ చేయడం జరిగింది.ప్రభుత్వం అందించే ఈ సహాయం తమకు ఎంతో బలం చేకూరిందని ట్రాన్స్జెండర్ వ్యక్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి.ఏ.ప్రమీల గారు మరియు సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్ పాల్గొన్నారు.

# బాన్సువాడ ఆసుపత్రి కి రాష్ట్ర పురస్కారం




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 6: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ చూపిన ఆరోగ్య శాఖ సిబ్బందిని, మరియు ఆసుపత్రులను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.ప్రభుత్వ ఆసుపత్రి లో ఎక్కువ కాన్పులు నిర్వహించిన బాన్సువాడ ఆసుపత్రి ఉత్తమ ఆసుపత్రి గా ఎంపికైంది. రవీంద్ర భారతి లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రేపు రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ. దామోదర రాజ నరసింహ గారి చేతులమీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు డచేస్ డా. విజయ భాస్కర్ అవార్డుఅందుకోనున్నారు. వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్ ద్వారా ఇట్టి సమాచారాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు డచేస్ డా.విజయ భాస్కర్ అందుకున్నారు.అవార్డు బాధ్యతను పెంచింది: డా. విజయ భాస్కర్.బాన్సువాడ ఆసుపత్రి కి రావడం చాలా సంతోషకరమని డా. విజయ భాస్కర్ తెలిపారు.ఆసుపత్రి లో పని చేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి కి ఈ అవార్డు అంకితమిస్తున్నట్టుగా ఆయన తెలిపారు.ఆసుపత్రి పురోభవృదిలో అనునిత్యం తమ వెంట ఉండే గౌ.ఎమ్మెల్యే.శ్రీ.పోచారం శ్రీనివాస్ రెడ్డి కి,కలెక్టర్, శ్రీ. ఆశిష్ సంగ్వాన్ కి, సబ్ కలెక్టర్. కిరణ్మయికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు.

# ఏప్రిల్ 7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం -ఆరోగ్యమే అసలైన ఆనందంబిమంజుల పత్తిపాటి



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో ప్రతినిధి ఏప్రిల్ 6: మన జీవితం ఒక సుదీర్ఘ ప్రయాణం కావాలి అంటే కావలసింది ఆరోగ్యమే..! డబ్బు, పేరు ఎంత ఉన్న ముందుగా కావలసింది ఆరోగ్యమే..!మన శుభ్రతే ఆరోగ్యానికి మొదటి మెట్టు అని మరచిపోకు..!పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనేనీకు ఆరోగ్యం అని మరచిపోకు..!నీవు మారితే నీ వాడ మారుతుంది..! నీ వాడ పరిశుభ్రత నీ చేతుల్లో వుంది..! ఆరోగ్యంతో ఉన్న వాడు నిజమైన ధనవంతుడు..! అనారోగ్యంతో బాధపడుతున్న వాడు నిజమైన పేదవాడు..! మార్పు మన నుండి మొదలు పెడుదాం..! బావి తరాలకు మార్గదర్శి అవుతాం..! రచన మంజుల పత్తిపాటి( కవయిత్రి)మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218.

# వాటర్ వర్క్స్ ఎండీని కలిసి పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందించినా మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్..



**కాప్రా మండలం** తెలంగాణ కెరటం:మేడ్చల్ జిల్లా కాప్ర మండలం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎప్పటికప్పుడు ముందుండే నాయకురాలు బొంతు శ్రీదేవి యాదవ్ , వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్‌లోని పలు అత్యవసర సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

1) కాలనీల అత్యవసర పనుల మంజూరు కోసం ప్రత్యేక విజ్ఞప్తి

ఈ సందర్భంగా నేతాజీ నగర్ (2 లైన్స్), వీర్ కాలనీ, లోకమాత కాలనీ, డాక్టర్స్ కాలనీ, కుషాయిగూడ, మీనాక్షి నగర్ (2 లైన్స్), శిశు మందిర్ స్కూల్ పరిసరాలు, ఫుకెట్ నగర్, కృష్ణారెడ్డి నగర్ కాలనీలలో అత్యవసరంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని బొంతు శ్రీదేవి యాదవ్ ప్రత్యేకంగా వివరించారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎండీ అశోక్ రెడ్డి వెంటనే పనులకు అనుమతులు మంజూరు చేసి, వచ్చే 15 నుండి 20 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

2) రూ.40 లక్షల కార్పొరేటర్ బడ్జెట్ సాధన

బొంతు శ్రీదేవి యాదవ్ నిరంతర కృషి ఫలితంగా హైదరాబాద్ మున్సిపల్ వాటర్ సివిల్ సప్లై సర్వీస్ బోర్డ్ కింద కార్పొరేటర్ బడ్జెట్‌లో రూ.40 లక్షల నిధులు మంజూరు చేయబడినట్లు తెలిపారు.

ఈ నిధులతో సాయి కృష్ణ ఎన్‌క్లేవ్, శుభోదయ కాలనీ, మీనాక్షి నగర్, కుషాయిగూడ తదితర నాలుగు కాలనీలలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

3) ప్రభుత్వ నిధులు విడుదల కాగానే పనుల ప్రారంభం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా కేటాయించిన బడ్జెట్‌కు సంబంధించిన ప్రభుత్వ నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభిస్తామని ఎండీ హామీ ఇచ్చినట్లు బొంతు శ్రీదేవి యాదవ్ ప్రజలకు తెలియజేశారు.

4) హనుమాన్ నగర్‌కు కొత్త పైప్‌లైన్ కోసం బలమైన విజ్ఞప్తి

హనుమాన్ కాలనీలో ఇప్పటికే శాంక్షన్ అయిన 200 మీటర్ల డియా పైప్‌లైన్ చేంజ్ ఆఫ్ సైట్ కారణంగా చర్లపల్లి ప్రాంతానికి మళ్లించి, హనుమాన్ నగర్‌కు 300 మీటర్ల కొత్త డియా పైప్‌లైన్‌ను మంజూరు చేయాలని బొంతు శ్రీదేవి యాదవ్ ప్రత్యేకంగా కోరారు.

15 రోజుల్లో పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తామని హామీ ఈ అన్ని పనులను వచ్చే 15 రోజుల్లో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి హామీ ఇవ్వగా, ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించిన సంబంధిత అధికారులకు బొంతు శ్రీదేవి యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి** తెలంగాణ కెరటం:భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హాఫీజ్ పేట్ డివిజన్, హుడా కాలనీ, హాఫీజ్ పేట్ గ్రామంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నళబీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్. భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హాఫీజ్ పేట్ డివిజన్ హుడా కాలనీ లో సీనియర్ నాయకులు సత్యనారాయణ మరియు విష్ణు దత్ హాఫీజ్ పేట్ గ్రామంలో కంటేస్టేడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని జెండా ఎగురవేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై, దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతా వాదానికి కట్టుబడి, పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ, అటల్, అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శకంలో అమిత్ షా , జేపీ నడ్డా నాయకత్వంలో 14 కోట్ల సభ్యత్వాలు, 10 లక్షల బూత్ లకు గాను 7,60,000 బూత్ కమిటీ లు, 17000 డివిజన్ల కమిటీలు,950 జిల్లాల కమిటీలు,33 రాష్ట్రాల అధ్యకులతో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించిందని తెలిపారు, మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాత ను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో ప్రతి నాయకుడు, కార్యకర్తలందరూ పాల్గొని దొంగవోట్లు, తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా సిద్ధం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, రాబోయే రోజుల్లో వచ్చే సైబరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాషాయం జెండా ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త ,నాయకులు ఇప్పటి నుండే పనిని ప్రారంభించాలని సూచించారు, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ గెలుపు సీఎంసీ ఎన్నికల నుండి ప్రారంభమై రాష్ట్రం లో ఏ ఎన్నిక జరిగినా గెలిచేందుకు మోదీ నాయకత్వంలో ప్రతి ఒక్కరం మన వంతు కృషి చేయాలన్నారు,డివిజన్ అధ్యక్షులు జితేందర్, రాధాకృష్ణ యాదవ్ ,రమణయ్య ,శ్రీనివాస్ యాదవ్, రాజు, శ్రీశైలం కురుమ, శ్రీధర్ గౌడ్, రంగారెడ్డి, జగన్ గౌడ్ ,రవి, శ్రీనివాస్, మనోజ్ యాదవ్, రాజు,పద్మ,వినయ్, శివ కుమార్ యాదవ్,రమేష్ యాదవ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆవుల రాజి రెడ్డి ఆధ్వర్యంలో రెండవ విడత జాబ్ మేళా విజయవంతం



**నర్సాపూర్** తెలంగాణ కెరటం:మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోనీ శ్రీ సాయి కృష్ణా గార్డెన్స్ లో నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండవ జాబ్ మేళా విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మొత్తం సుమారు 600 మంది యువత హాజరై ఉద్యోగ అవకాశాల కోసం పాల్గొన్నారు.జాబ్ మేళాలో వివిధ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేశాయి. అందులో భాగంగా 200 మందికి ఉద్యోగ అవకాశాలు లభించగా, మరో 150 మంది అభ్యర్థులు తదుపరి దశల కోసం షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు.ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం తన ముఖ్య లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలను నిర్వహించి నిరుద్యోగ యువతకు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత ఆవుల రాజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని కోరారు.

# రైతులపై ఉన్నత అధికారుల నిర్లక్ష్య వైఖరి



**ఝరసంఘం** తెలంగాణ కెరటం:సంగారెడ్డి జిల్లా ఝరసంఘం మండలం వనంపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 57 లో గల 24 ఎకరాలు 26 గుంటల పట్టా భూమి, గా సామాజిక వర్గానికి చెందిన లంబాడి వంశస్థుల భూమి తాత ముత్తాతల నుండి సాగు చేస్తూ జొన్న, కుసుమ, కంది మొదలైన పంటలు పండించి కొంటున్నారు. ఈ పట్టా భూమి దాదాపు 56 మంది చిన్న రైతుల పేరు మీద ఉంది, ఈ భూమి పై కన్నేసిన బడా పెత్తందారు వెంకటేశ్వర్ రావు, ఈ భూమి పక్కన తనకు ఉన్న వంద పైచిలుకు భూమి కి అనుకోని ఉన్న ఈ చిన్న గా రైతుల భూమి పై కన్ను పడి తమిళనాడు మాజీ గవర్నర్ పీస్ రామ్ మోహన్ రావు మా మేన మామ అని, డీజీపీ వాళ్ల చుట్టం అని, రాష్ట్ర చీఫ్ సెక్రటరీ బంధువు అని చెప్పి ఈ చిన్న రైతుల భూమి కబ్జా చెయ్యడానికి చూస్తున్నారు అని రైతుల ఆవేదన చెందుతున్నారు.రైతులు బాధ చెప్పడానికి అని కలెక్టర్ ఆఫీస్ కి వస్తె, నిర్లక్ష్యంతో వ్యవహరించిన కలెక్టర్.గిరిజన రైతులు తమ బాధను చెప్పడానికి ఏమి చెయ్యాలో అర్థం కాక మీడియా నీ ఆశ్రయించడం జరిగింది.లంబాడి రైతులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసి మా తాతలు నుండి సంక్రమించిన భూమిని కాపాడాలి అని కోరినారు.రాష్ట్ర లంబాడి హక్కుల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్ రాథోడ్ మాట్లాడుతూ మా లంబాడీల పట్టా భూమిని ఎవరైనా కాజయ్యడానికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదు అని అవసరం అయితే రాష్ట్ర స్థాయిలో గా లను ఏకం చేసి ఉద్యమిస్తామని అని అన్నారు.ఈ కార్యక్రమంలో బోజ్యనాయక్ తండా రైతులు బోజ్యనాయక్, మాజీ గ్రామ సర్పంచ్ కిషన్ నాయక్, గణేష్, దేవుల, రమేష్, శంకర్ నాయక్ , జీవులు, శక్రియ మొదలగు రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి విజ్ఞప్తులను సత్వర పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**నర్సాపూర్** తెలంగాణ కెరటం: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు, విజ్ఞప్తులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, లతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ఫిర్యాదులను శాఖల వారీగా స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తూ లిఖితపూర్వక వివరణ అందజేయాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బండి రమేష్

**కూకట్ పల్లి** తెలంగాణ కెరటం: కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ అధ్యక్షులు



సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా కండ్లకోయ లోని నిమ్మల కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమం లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టి పీ సీ సీ ఉపాధ్యక్షుడు జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఁ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ పాల్గొని హరివర్ధన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారికి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం



**జిన్నారం** తెలంగాణ కెరటం:జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో 18 వార్డు కౌన్సిలర్ దీన ప్రవీణ్ ఆధ్వర్యంలో గతంలో ఉన్న పెండింగ్ సిసి రోడ్డు పనులు ప్రారంభం. ఈ కార్యక్రమంలో వెంకటేష్ గౌడ్ తోట సంజీవ యనగండ్ల నరేందర్ గోకర్ శ్రీనివాస్ గౌడ్ బాల్ రెడ్డి శంకరయ్య పల్నాటి భాస్కర్ పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్య సమస్త కుట్టు శిక్షణ కేంద్రం



**మునిపల్లి** తెలంగాణ కెరటం: మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోని పెద్ద గోపులారం గ్రామం లో మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభించి 26-మహిళలకు శిక్షణ ఇచ్చి మరియు కుట్టు యంత్రం 26-పంపిణీ చేయడం జరిగిందిలి ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి గోపులారం సర్పంచ్ మల్లేశం, తాజా మాజీ ఎంపీటీసీ పాండు, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, ఉప సర్పంచ్, సీనియర్ నాయకులు రసూల్ పటేల్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**మునిపల్లి** తెలంగాణ కెరటం:మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా



మునిపల్లి మండలం లోని మన్నాన్పల్లి గ్రామం లో సీ సీ రోడ్ నిర్మాణ కార్యక్రమం లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ అంజి రెడ్డి, ఉప సర్పంచ్ ఆనంద్ అండ్ మారుతి, సీనియర్ నాయకులు రాజు దొర, రసూల్ పటేల్, ప్రతిప్ రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యానికి ప్రయత్నించిన వ్యక్తిని కాపాడిన పటాన్ చెరు పోలీసులు



**పటాన్ చెరు** తెలంగాణ కెరటం:సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ లో గల పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చే రామేశ్వరం బండా(వీకర్ సెక్షన్ కాలనీ) నివచించే నరసింహ అనే యువకుడు నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను అని 100 కు కాల్ చేయగా...పోలీస్ పెట్రోలింగ్ విధుల్లో ఉన్నటువంటి పటాన్ చెరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే ఏ.ఎన్.ఐ సంవత్ కుమార్,కానిస్టేబుల్ మహేందర్ యాదవ్ స్పందించి 100 కాల్ చేసిన ఆత్మహత్యానికి పాల్పడుతున్న నరసింహ అనే కాపాడారు.అలాగే సదరు ఆత్మహత్యానికి పాల్పడిన నరసింహ అనే వ్యక్తిని వైద్య నిమిత్తం కొరకు పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఏప్రిల్ 10 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**నర్సాపూర్** తెలంగాణ కెరటం:ఏప్రిల్ 10 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని,జిల్లా వ్యాప్తంగా 518 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై అధికారులు, ట్రాన్స్ పోర్ట్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, రైస్ మిల్లర్ల యాజమాన్లలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, ధాన్యం కొనుగోలు సామాగ్రిని ఏర్పాటు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. గన్ని బ్యాగులు, తూకం, తార్పాలిన్ కవర్లు, మొదలగు సామాగ్రి అందుబాటులో ఉండాలన్నారు. రైస్ మిల్లు యజమానులు హమాలీని, రవాణా వాహనాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రైస్ మిల్లులో అన్లోడింగ్ ప్రక్రియ త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రైస్ మిల్లర్ యజమాన్యాలకు సూచించారు. యాసంగి సీజన్ సిఎంఆర్ ను కూడా త్వరగా చేయాలని సూచించారు. తూనికల కొలతల అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, రైస్ మిల్లుల్లో ధాన్యం తూకం కొలతలను తనిఖీ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి నిత్యానంద, ఫీల్డ్ సప్లై మేనేజర్ జగదీష్, జిల్లా కోపరేటివ్ అధికారి కరుణాకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, రైస్ మిల్లు యాజమాన్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

**సంగారెడ్డి** తెలంగాణ కెరటం: భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో బీజేపీ జెండాను విష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశపాండే , సంగమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్ రెడ్డి, మాణిక్ రావు పాల్గొన్నారు.జిల్లా సీనియర్ నాయకులు రాములు, సుభాష్ రెడ్డి,రాజు రాథోడ్, వెంకట నర్సింహా రెడ్డి, అరుణ్ రాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.వివిధ మండలాల అధ్యక్షులు ఆదిత్య, విజయ్, గిరి, వాసు మరియు ఇతర నాయకులు హాజరయ్యారు. అదేవిధంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ , నాయకులు పవన్, సుమన్ నాగరాజు, భూమయ్య, మీనా మరియు ఇతర కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



# తెలంగాణ రైజింగ్ 2045 లక్ష్యాలకు వ్యవసాయం కీలకం -- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**పటాన్ చెరు** తెలంగాణ కెరటం: ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ , ఇక్రిశాట్ సంయుక్త ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గానికి చెందిన యువ రైతులకు సాయిల్ హెల్త్ వాలంటీర్లు గా రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం , జిల్లా లోని పటాన్ చెరు ఇక్రిశాట్ వ్యవసాయ క్షేత్రంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు చెందిన ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్క రైతును ఎంపిక చేసి సాయిల్ హెల్త్ వాలంటీర్గా శిక్షణ అందించడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు . ఈ శిక్షణలో భూసార పరీక్షలు, పంటల ఎంపిక, పంటల సరళి మార్పులు, వాతావరణ పరిస్థితుల ప్రభావం, అంతర్ పంటల సాగు, సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలపై నిపుణులు వివరంగా అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... రైజింగ్ తెలంగాణ 2045 లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడం, అగ్రిటెక్ వినియోగాన్ని ప్రోత్సహించడం, లాభసాటి పంటలు, పంటల విలువ ,వృద్ధి ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రైతుల ప్రధాన ఆస్తి భూమి అని, భూమి ఆరోగ్యంగా ఉంటేనే పంటల దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. భూమి ఆరోగ్య పరిరక్షణపై రైతుల్లో అవగాహన పెంచడంలో సాయిల్ హెల్త్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. శాస్త్రీయ పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణ స్థాయికి చేరేలా వాలంటీర్లు కృషి చేయాలని తెలిపారు. రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల భూమి సారవంతత దెబ్బతింటోందని మంత్రి పేర్కొన్నారు . పంటలమార్పిడి ద్వారా భూసారం పెంపొందించవచ్చని సూచించారు . రైతులు బయో ఫెర్టిలైజర్లు, సేంద్రీయ ఎరువులు వినియోగించడం ద్వారా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు . అంతర్ పంటల సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందడమే కాకుండా నేల గుణాత్మకతను కూడా మెరుగుపరచవచ్చని అన్నారు. వ్యవసాయ యాంత్రిక పద్ధతులు ,టెక్నాలజీ ఆధారంగా లాభదాయక వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ముఖ్య శాఖ కార్యదర్శి సురేంద్ర మెహన్, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జానయ్య, కొండా లక్ష్మణ్ హార్టీకల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ రాజిరెడ్డి, హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా, ×జ=×ూాు డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్,డిప్యూటీ డైరెక్టర్ జనరల్ స్టాన్ఫోర్డ్ బ్లాడే, జడ్పీ సీఈఓ జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు , వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆహార భద్రతపై అవగాహన పెంపొందించాలి -- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి** తెలంగాణ కెరటం: ఆహార భద్రతలో భాగంగా ప్రజలు ఆహార పదార్థాల కొనుగోలు సమయంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పరిశీలించి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ సముదాయంలో జిల్లా ఆహార పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో అవగాహన సదస్సులు, లైసెన్స్ మేళా, ఫుడ్ స్టాళ్లను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహారంలో కల్తీలపై లైవ్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించారు.కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో "పండ్లను కృత్రిమంగా పక్వం చేయుటకు సరైన మార్గం" అనే పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో అంగన్వాడీ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి, వారికి సర్టిఫికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆహార వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్సులు పొందుతూ, ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కల్తీ ఆహారం బారినపడకుండా ఆహార పదార్థాలు కొనుగోలు చేసే ముందు నాణ్యత, ఎక్స్పైరీ తేదీలను పరిశీలించాలని సూచించారు. ఎక్కడైనా కల్తీ ఆహార పదార్థాలు ఉన్నట్లయితే తక్షణమే ఆహార భద్రత అధికారులకు ఫిర్యాదు చేస్తే వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కల్తీ లేని ఆహార పదార్థాల విక్రయం జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 6 నుండి 11 వరకు "ఆరోగ్య వారోత్సవం" నిర్వహిస్తున్నదని తెలిపారు. ప్రజలు ఆహార సంబంధిత ఫిర్యాదుల కోసం 9908978790 / 9985600602 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేందర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు అమృత, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed Published & Owned by KUKKLA RAJU, Printed at: VARNITHA PRINTING PRESS, 3-22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL KAMAREDDY DISTRICT 503144. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE,RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR& MANAGING DIRECTOR KUKKLA RAJU. RNI NO TELTEL/2022/82307 Cell: 9032191112 Email: telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net